# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 4 | మే | 2025 | పేజీలు: 5




## రేపటి (5) నుంచి భూ భారతి
# రెవెన్యు సదస్సులు

- అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
- గూగుల్ మీట్ ద్వారా తహసీ ల్దార్లకు దిశా నిర్దేశం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా భోర జ్ మండలం
- భూ భారతి గ్రామ రెవెన్యు సద స్సులు
- భోరజ్ మండలం పైలె ట్ ప్రాజెక్టుగా ఎంపిక
- మూడు టీములతో గ్రామ రెవె న్యూ సదస్సులు
- భోరజ్ మండలంలో 28 గ్రామా లు



ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి) భూ భారతి గ్రామ రెవెన్యు సదస్సులు ఈనెల 5 నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి తెలిపారు. గ్రామ రెవెన్యు సద స్సులో భాగంగా జిల్లాలో బోర జ్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేయడం జరిగింద ని, దీనికి సంబంధించి సదస్సు లు నిర్వహించే చోట అన్ని ఏ ర్పాట్లు చేయాలని శనివారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలె క్టర్ రాజర్షి షా తహసీల్దార్ల కు పలు సూచనలు సలహాలు,తో పాటు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 20 వ తేదీ వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో రెవె న్యూ సదస్సులను నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాలు మేరకు ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు పైలెట్ ప్రాజె క్టుగా తీసుకుని జిల్లా కేంద్రాల ను మినహాయించి జిల్లాలో ఒ క మండలాన్ని పైలెట్ గా తీసు కుని గ్రామాల్లో రెవెన్యూ సద స్సులు నిర్వహించి భూసమ స్యలపై ప్రజల నుంచి దరఖా స్తులను తీసుకోవడం జరుగు తుందని, ఈ నేపథ్యంలో భోర జ్ మండలాన్ని పైలెట్ గా తీసు కోవడం జరిగిందనీ ఆన్నారు. ఈ సందర్భంగా భోరజ్ పైలెట్ లో మూడు టీమ్ లను ఏర్పా టు చేయడం జరిగిందని, అం దుకు తగిన ఏర్పాట్లు చేయా లని ఆన్నారు.గ్రామానికి వెళ్ళే ముందురోజు

..మిగతా 2లో

### విద్యార్థులుక్రీడలతో పాటు
## చదువుల్లోనూ రాణించాలి

**కేస్లాపూర్ వేసవి క్రీడా శిబిరంప్రారంభోత్సవంలో**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**

**కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి ఎం పి నగేష్**

**ఖానాపూర్ మే 3( ప్రజా జ్యోతి)** విద్యార్థులు యువత క్రీడలతో పాటు చదువుల్లోనూ రాణిస్తూ...ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్అన్నారు శనివారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎంపీ గోడం నగేష్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర లతో,నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకటరావు పటేల్ గార్లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.భవిష్యత్తు బాగుపడాలంటే ప్రతి ఒక్క యువతి,యువకుడు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని అన్నారు. క్రీడాకారులు గొప్ప లక్ష్యాన్ని పెట్టుకొని,ఆ దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. క్రీడలను తాత్కాలిక ఆనందం కోసం ఆడకుండా గుర్తింపుతో పాటు ఆర్థికంగా ఎదగడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు.తల్లి తండ్రుల పేరును ప్రపంచ నలుమూలల చాటిచెప్పేలా క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- జిల్లాలో 295 మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యుల కు కౌన్సిలింగ్
- జిల్లాలో వారం రోజుల పాటు జరిగిన స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్
- వారం రోజులలో 295 వాహ నాలు స్వాధీనం
- ఈసారి మొదటి తప్పుగా కౌ న్సిలింగ్ ద్వారా విడిచి పెట్టాం
- ఇకనుండి తల్లిదండ్రులపై కేసు
- మైనర్లు వాహనం నడపడం వ ల్ల ప్రమాదాలకు గురికావడం, ప్రమాదాలను గురిచేయడం జరుగుతుంది
- 18 సం" పైబడిన లైసెన్స్ లేని వారు లైసెన్సును పొందాలి, తగిన సహాయం అందజేస్తా

2

### కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థిక సహాయం
## తొందరగా అందేలా చర్యలు తీసుకోవాలి



**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)** పేదింటి ఆడపిల్లల పెళ్లికి ప్రభు త్వం నుంచి వచ్చే ఆర్థిక సహా యం లబ్ధిదారులకు త్వరగా అందే విధంగా చూడాలని ఎ మ్మెల్యే పాయల శంకర్ అన్నా రు. పెళ్లి అయినా సంవత్సరం వరకు కూడా ఆర్థిక సహాయం అందకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బోర జ్, బేల, రూరల్, జైనథ్ మండ లాల కళ్యాణ లక్ష్మీ, షాది ము బారక్ లబ్దిదారులకు ఆదిలా బాద్ లోని జెడ్పి సమావేశం మందిరంలో శనివారం ఆర్థిక సహాయం చెక్కులను అందిం చారు. ఆడ పిల్లల పెళ్లి అంటే తల్లిదండ్రులకు

..మిగతా 2లో




## ప్రజల సొమ్ముతో విదేశీ పర్యటన పేరుతో జలసాలా

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి మే 03 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు ప్రజా సొమ్మును నకిలీ నాసిరకంతో వ్యాపారం చేస్తూ ప్రభుత్వ అనుమతులు పొందిన వ్యక్తులు మాత్రమే ఆయా సంబంధిత శాఖల నుండి లైసెన్సులు పొంది ప్రైవేట్ వ్యక్తులకు పైసలకు అమ్ముకొని మరో పక్క ప్రైవేట్ వ్యక్తులను వ్యాపారాల్లో నియమించుకొని జలసాల కోసం విదేశీ పర్యటనల పేరుతో కాలం నెట్టుకొస్తున్న వ్యక్తులపై సంబంధిత శాఖ అధికారులు ఎవరికైతే ప్రభుత్వ లైసెన్సులు పొందారో వారు మాత్రమే పని చేస్తే ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది జిల్లాలో విచ్చలవిడిగా మెడికల్ వ్యాపారం ప్రవేట్ వ్యక్తులతో నడుపుతున్న ఆయా షాపులను వెంటనే మూసివేయాల్సిన అవసరం ఉందంటున్న స్థానికులు నాణ్యత లేకుండా నాసిరకం నకిలీ వ్యాపారం చేస్తూ కోట్లు సంపాదిస్తున్న వ్యక్తులపై సంబంధిత శాఖ ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి ఎవరికైతే లైసెన్సులు ప్రభుత్వం అందించిందో వారు మాత్రమే ఆయా షాపుల్లో పనిచేసి నాసిరకం నకిలీ వ్యవస్థ లేకుండా చూస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవలసిన అవసరం ఉందంటున్న స్థానికులు



## టీజీఎస్ ఆర్టిసి సమ్మెకు ఐఎన్టియుసి దూరం

**ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆర్టీసీ జేఏసీ చేపట్టి న సమ్మెకు ఐఎన్ టియుసి దూ రంగా ఉంటున్నట్టు, ఏమాత్రం మద్దతు ఇవ్వడం లేదని, తమ మద్దతును ఉపసంహరించు కున్నామని ఆ సంఘం స్పష్టం చేసింది. ఆత్మీయ సభ ముఖ్య అతిథి తెలంగాణ టిజిఎస్ఆర్టిసి ఐఎన్ టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూ ద్, రాష్ట్ర ఐఎన్ టియుసి జన రల్ సెక్రెటరీ మల్లేష్, అన్ని జి ల్లాల ఐఎన్ టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ లు, ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లుఏక తీర్మానం చేశారు. ఈ నెల 7 న టీ జి ఎస్ ఆర్ టి సి జేఏ సీ సమ్మెకు సమ్మెకు పిలు పుని చ్చిన విషయం విధితమే. ఇక సమ్మె కు మద్దతు ఇవ్వడం లే దని తేల్చి చెప్పారు. సమ్మెలో పాల్గొన వద్దని తీర్మానం చేశా రు. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మె చేయవద్దు అని పిలుపు ఇచ్చినందుకు, సంఘాల నేత లతో ప్రాధేయ పడ్డారని, సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అందువల్ల తాము సమ్మెకు మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ అదిలాబాద్ ఆత్మీయ ఐ ఎన్ టి యు సి సభలో ఆర్టీసీ కార్మికులు, నాయకులు సయ్యద్ మహబూ బ్, వర్కింగ్ కంటెంట్,దేవదాస్ చారి, కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మల్లేశం జనరల్ సె క్రెటరీ, ఆఫీస్ ఖాన్,సురేందర్ సెక్రటరీ, భాస్కర్ శ్రీదేవి సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# దారిదోపిడి కేసులో నలుగురు యువకులు అరెస్ట్

### ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్
### లారీ అద్దాలు పగలగొట్టి, డ్రై వర్ వద్ద డబ్బు కాజేసిన నలు గురు
### ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
### బాధితుని ఫిర్యాదు మేరకు కే సు నమోదు,
### యువకుల అరెస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)** ఒక దారి దోపిడి కేసులో నలు గురు యువకులను అరెస్ట్ చేసి నట్లు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎ స్ తెలిపారు. వివరాలలో గురు వారం మే 2 న ఉత్తరప్రదేశ్ కు చెందిన లారీ డ్రైవర్ ఫురా□న్ అలీ ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసి దర్యాప్తు చేయగా నిం దితులు నలుగురు పట్టబడ్డా రని ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. నిందితుల వివరాలు షేక్ సోహెలు ద్దీన్, డ్రైవర్, ఇచ్చోడా,సలాం శ్రావణ్ కుమార్, అడేగం, ఇ చ్చోడ,షేక్ రహిల్ షేక్ గఫార్, కిన్వట్, మహారాష్ట్ర.సలాం ఏ అబ్దుల్ యాసిర్, సిరిచెల్మ గ్రా మం , ఇచ్చోడ. ఈ నలుగురు నిందితులు రెండవ తారీఖున హర్యానా దాబా వద్ద ఆగి ఉ న్న లారీ అద్దాలను పగలగొట్టి బాధితుడి వద్ద నుండి ఆరున్న ర వేల రూపాయలను దారి దో పిడి చేశారని తెలిపారు. నింది తులను పట్టుకొని అరెస్టు చే యడం జరిగిందని తెలిపారు. నిందితులపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో 141/2025, అండ ర్ సెక్షన్ 309 (4) బిఎన్ఎస్ తో కేసు నమోదు చేయడం జ రిగిందని తెలిపారు. తప్పు చే సే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యువత ను తల్లిదండ్రులు గమనిస్తూ ఉం డాలని, చెడు మార్గంలో ప్రయా ణించకుండా జాగ్రత్తలు వహిం చాలని సూచించారు.

## పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ



**ఖానాపూర్ మే 3 (ప్రజా జ్యోతి)** నిర్మల్ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న నాకాబందిలో బాగంగా గిరిజన ప్రాంతమైన పెంబి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పెంబి పోలీస్ సిబ్బంది తో కలిసి పెట్రోల్ బంక్ బస్సు స్టాండ్ నాకాబందీ లో భాగంగా వాహనాల తనిఖి చేయడం డ్రంకన్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తుల పై కేసులు నమోదు మైనర్ డ్రైవింగ్ కేసులు , సరైన పత్రాలు లేని వారి వాహనాల పై స్పాట్ చలన్ నమోదు చేయడం జరిగిందని పెంబిఎస్ఐ సిబ్బంది తెలిపారు.

## విధులకు ఆటంకపరిచిన వ్యక్తి అరెస్టు, రిమాండ్

### మోచిగల్లికి చెందిన ఘటికీ ముఖేష్ అరెస్ట్
### డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో సహకరించనందున, ఎస్ఐ విధులకు ఆటంకపరిచిన నిందితుడు



**ఆదిలాబాద్ టౌన్, మే 3, (ప్రజాజ్యోతి)** పట్టణంలో విధులలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహి స్తున్న ఎస్ఐ కి ఆటంకపరచిన వ్యక్తి గటిక ముఖేష్ ను అరెస్టు చేయడం జరిగిందని, ఆదిలా బాద్ ఒకటో పట్టణ సీఐ బి సు నీల్ కుమార్ తెలిపారు. మే 2 న రాత్రి రవీంద్ర నగర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహి స్తున్న ఎస్ఐ తో వాగ్వాదానికి దిగి పోలీస్ స్టేషన్ లో ఎస్సై వి ధులు నిర్వర్తించకుండా ఆటం కపరిచిన కేసులో వ్యక్తిని అరె స్టు చేసి రిమాండ్ కు తరలించ డం జరిగిందని తెలిపారు. ఇత నిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 219/25తో అండర్ సెక్షన్ 121,132 బి ఎన్ ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిం దని తెలిపారు.



## పోలీసు సిబ్బంది విధులను క్రమశిక్షణతో నిర్వహించాలి

### సిబ్బంది ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
### విధులలో చెడు వ్యసనాల ను కలిగి ఉండరాదు
### అనవసరంగా తెలియని వ్యక్తు లకు పూచికత్తు (షూరిటీ) ఇవ్వకుండా ఉండటం మంచిది
### వయసు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ సాధన
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)** సిబ్బంది విధులను నిర్వర్తించే క్రమంలో క్రమశిక్షణతో ఉండా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తెలియజేశారు.ప్రతి శనివారం రోజున స్థానిక పోలీ స్ హెడ్ క్వార్టర్స్ లో సిబ్బంది ప్రతి ఒక్కరికి పరేడ్ నిర్వహించ బడుతుందని, పరేడ్ వల్ల సి బ్బంది ఒకరి మధ్య ఒకరికి మ ధ్య సత్సంబంధాలు మెరుగు పడతాయని, అదేవిధంగా సి బ్బంది ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని తెలిపారు. పరేడ్ లో మొదటగా రిజర్వ్ ఇన్స్ పె క్టర్ టి మురళి జిల్లా ఎస్పీకి గౌ రవ వందనాన్ని సమర్పించి ఏ డు ప్లాటూన్ లతో కూడిన పరే డ్ లో విడతలవారీగా ప్రత్యేక గౌరవ వందన సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమా ట్లాడుతూ పరేడ్ వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచి స్తూ, సిబ్బంది విధులలో చెడు వ్యసనాలను సేవించకుండా ఉండాలని సూచించారు. పోలీ సు వ్యవస్థకు క్రమశిక్షణ తప్ప నిసరిని క్రమశిక్షణ ఉల్లంఘన జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపా రు. సిబ్బంది చేసిన పరేడ్ మ రింత ఉత్సాహంగా నిర్వహిం చాలని సూచించారు. అదేవి ధంగా ఇతరుల ఇతర వ్యక్తుల కు తెలియని వ్యక్తులకు పూచి కత్తులు (షూరిటీ) ఇవ్వకుండా ఉండాలని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా పరేడ్ కు బదులు యోగ శిక్షణ ను అందించారు. పరేడ్ లో భా గంగా సిబ్బంది అందరికీ ఆ యుధాలపై, వాటి వినియోగం పై, ట్రాఫిక్ సిబ్బందికి సిగ్నల్స్ పై శిక్షణ అందించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరు ణాకర్, కే ఫణి ధర్, రిజర్వ్ ఇ న్స్ పెక్టర్ లు టి మురళి, బి శ్రీ పాల్, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐ మావల వి విష్ణువర్ధన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.




## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్వో సుజాతకు యంగ్ స్టార్ యూత్ వినతి

**ఖానాపూర్ మే 3( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా లో ఏర్పడిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో సుజాతకు కాలనీ కి చెందిన యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు షేక్ షకీల్ ఉపాధ్యక్షులు అల్వాస్ లు వినతి పత్రం అందజేశారు 400 పేద కుటుంబాలు డబుల్ బెడ్ రూమ్ కాలనిలో నివసిస్తున్నాయని ప్రతి నెల రేషన్ బియ్యం పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరానికి రావాలంటే వ్యయ భారం కలుగుతుందని అన్నారు బియ్యం తీసుకొని రావాలంటే ఆటోకు 100 నుండి 200 ల రూపాయల వరకు కిరాయి కలుగుతుందనిఅన్నారు కాలనీవాసుల పరిస్థితులను అర్థం చేసుకొని ఇక్కడే రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు ఎమ్మార్వో సుజాత సానుకూలంగా స్పందించినట్లు కాలనీ యంగ్ స్టార్ యూత్ సభ్యులు తెలిపారు



## రైతుసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### బిర్సాయిపేటలో మహిళా సమాఖ్య వరి ధాన్య కేంద్రం ఏర్పాటు

### ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు పటేల్

**ఖానాపూర్ ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి)** రైతుల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం బిర్సాయిపేట గ్రామంలో శిరిడి సాయిబాబు మహిళ సమాఖ్య భూపేట, బిర్సాయిపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ...స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.నేడు మహిళ సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అప్పగించామని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.సన్నలను పండించాలని, సన్నలకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి రవీందర్,అధికారులు,రైతులు,మహిళ సంఘాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### నీట్ (యుజి)-2025 పరీక్షా కేంద్రాల వద్ద

# పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు





### పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ అమలు

### జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 1659 మంది అభ్యర్థులు

### పరీక్షా కేంద్రాల వద్ద 150 మంది సిబ్బందితో బందోబస్తు

### నీట్ పరీక్షా కేంద్రాల వద్ద బందో బస్తు విధులు నిర్వర్తించే అధి కారులతో సమావేశం

### రేపటి విధులలో ఎలాంటి నిర్ల క్ష్యం వహించ వద్దని సూచన

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో నేడు ఆదివారం, (ఈనెల 4 న) మ ధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పా టు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ తెలియ జేశారు. పట్టణంలోని 7 పరీక్షా కేంద్రాలయిన తెలంగాణ గిరిజ న సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు,సాంఘిక సంక్షేమ గు రుకుల పాఠశాల,కళాశాల బా లికలు,ప్రభుత్వ బాలికల పాఠ శాల భూక్తాపూర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్ బం గారి గూడ తెలంగాణ మోడల్ స్కూల్, తెలంగాణ రెసి డెన్షి యల్ మైనార్టీ స్కూల్. లో 2 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపా రు. ఈ సందర్భంగా పరీక్షా కేం ద్రాల వద్ద విధులు నిర్వర్తించ బోయే అధికారులతో శనివా రం సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద పద్ధతి ప్ర కారం అభ్యర్థులను పూర్తిగా త నిఖీ చేసి లోపలికి అనుమ తిం చాలని తెలిపారు.మహిళలకు, పురుషులకు వేరువేరుగాప్రత్యే కంగా తనిఖీ కేంద్రాలు ఏర్పా టు చేయడం జరిగిందని,పరీక్షా కేంద్రాలను ఉదయం ఏడు గం టలకు పూర్తిగా తనిఖీ చేయా లనే సూచించారు. సరైన ధ్రువ పత్రాలు లేనిదే పరీక్షా కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించ కూడదని తెలిపారు. పరీక్షా కేం ద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో లో ఉంటుందని, జిరాక్స్ సెంట ర్ లు, ఇంటర్నెట్ సెంటర్ లకు అనుమతి ఉండదని తెలిపా రు. సిబ్బంది మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకు వె ళ్లరాదని సూచించారు.సిబ్బంది ఎండ తీవ్రతను బట్టి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎ స్కార్ట్ సిబ్బంది జవాబు పత్రా లు, ప్రశ్న పత్రాలు పూర్తి అయ్యేంతవరకు చివరి వరకు బందోబస్తులో ఉంటారని తెలి పారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనల ను చేశారు.

### అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థు లను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వర కు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడును.పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గం టల నుండి సాయంత్రం 5 గం టల వరకు జరుగును.పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థు లు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తు వులను గానీ, ఆభరణాలను గానీ, బ్యాగులు లాంటివి అ నుమతించబడవు. పరీక్ష కేం ద్రం ప్రవేశ ద్వారం వద్ద పురు షులను,స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. అభ్య ర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు మరియు రెండు పాస్పోర్ట్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలి.పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘా లో ఉంటాయి.పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదు. పరీక్ష రో జున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, కంప్యూ టర్ సెంటర్లు మూసివేయబడు ను.పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు ప్రతి ఒక్కరిని ముందు గానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి, పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడును. పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం మరియు అత్యవసర వైద్య సేవలకు గా ను ఏర్పాటు చేయడం జరుగు తుంది.అభ్యర్థులు పరీక్ష రా యడానికి ఎలాంటి పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావద్దు. పరీ క్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తా రు. పరీక్షకు హాజరయ్య అభ్య ర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు, ఇతర ఎ లక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతిం చబడవు.

# ఏకకాలంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నాఖాబంది






### జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 3, (ప్రజా జ్యోతి)** జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఎ.ఎస్పి. అవినాష్ కుమార్ నిర్మల్ ఏ.ఎస్పి రాజేష్ మీన ల పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది జిల్లా ఎఅర్ సిబ్బంది తో శనివారం సాయత్రం ఒకేసారి నాఖాబంది నిర్వహించారు . సరియైన ఆధారాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు పట్టుకోవటం జరిగింది. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్, ఇన్సూరెన్స్ లేని వాహనాల వాళ్ళ జరిగే ప్రమాదాలలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందదు. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన జిల్లా పోలీసులు ఎస్పి ఆదేశాలతో ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అన్ని లాడ్జ్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే మరియు రోడ్డు ప్రమాదాల నియంత్రనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఒకేసారి నాఖబంది నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీల్లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని ఇనస్పెక్టర్ లు, ఎస్ఐ లు , ప్రొబేషనరీ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.